www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 30 జూన్ 2023

5

తూర్పుగోదావరి

1న వికాస ఆధ్వర్యంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జూలై ఒకటో తేదీన వికాస ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పీడీ కె.లచ్చారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ప్రొడక్షన్ ట్రైని, నిట్(ఐటిఐ) బ్యాంకులో రిలేషన్‌షిప్ మేనేజర్, మత్తూట్ ఫైనాన్స్‌లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, సీనియర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్,ప్రొబేషనరీ ఆఫీసర్, డిక్సాన్ కంపెనీలో టెక్నీషియన్, క్రెడిట్ ఫైనాన్స్‌లో అసిస్టెంట్ మేనేజర్(సేల్స్), బ్రాంచ్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అలాగే డిడియుజికెవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబిఎ,ఎంకాం ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి రూ.12వేలనుంచి రూ.35 వేల వరకూ జీతం ఉంటుందన్నారు.వివరాలకు 8309010013, లేదా వికాస వెబ్ సైట్‌ను సందర్శించాలన్నారు.

ఖరీఫ్ సాగుకు విద్యుత్ గండం

వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో అధికారుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు విద్యుత్ గండం అడ్డంకిగా మారింది. తొలకరి వానల జాడ లేకపోవడంతో సాగుపై రైతులు అయోమయపరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బావులు, బోర్లు ఆధారంగా కొందరు విత్తనాలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంకొందరు రైతులు తమకున్న బోర్లు, బావులకు విద్యుత కనెక్షన్ ఇస్తే మోటార్లు పెట్టుకుని.. కొంతమేరకైనా సాగుకు సమాయత్తం కావాలని ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో విద్యుత్ అధికారుల తీరు అలాంటి రైతులకు ఇబ్బందిగా మారింది. దరఖాస్తు చేసుకుని నెలలైనా విద్యుత కనెక్షన్ లేక ఇబ్బందులు పడుతున్నారు. దరఖాస్తు చేసుకున్నాక ఇప్పటి వరకు రెండు పంటలు పండించిన కొందరు రైతులు తమ బోర్లు, బావులకు మాత్రం మోటార్లు బిగించుకోలేక పోయారు. ఇదే సమయంలో కొంత మంది ఉద్యోగులు దళారులుగా రైతుల నుంచి అదనంగా వసూళ్లు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

అడ్డుగోడలుగా ప్రభుత్వ నిబంధనలు

వ్యవసాయ పొలంలో బోరు కోసం ఉచిత విద్యుత్ సర్వీసుకు ప్రభుత్వ నిబంధనలు అడ్డుగోడలుగా మారుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 250కి పైగా దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకూ 52,869 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 2022-23 సంవత్సరానికి జిల్లాలో

1,700లకుపైగా సర్వీసులను మంజూరు చేశారు. గతంలో సులువుగా విద్యుత్ సర్వీసుకు అనుమతి లభించేది. ప్రస్తుతం పొలాల్లో ఉచిత విద్యుత్ సర్వీసు కావాలంటే సుమారు 15 రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేయాల్సి ఉంది. ఈ పత్రాల కోసం రైతులు వివిధ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. తహశీల్దార్ కార్యాలయం నుంచి ఫామ్-3 ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, విఆర్ఓ అనుమతి పత్రం, ఫొటోలు, వాల్టా చట్టం ఎన్ఓసి సర్టిఫికెట్, బోర్ వెల్స్ ధ్రువీకరణ పత్రం, భూమి ధ్రువపత్రాలు, పట్టాదారు పాసు పుస్తకం వంటివి సమకూర్చుకుని అనంతరం మీ-సేవలో దరఖాస్తు చేసుకోవాలి. కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, గతంలో సర్వీసు లేదని వ్యక్తిగత పూచీ పత్రం, మూడేళ్లుగా సాగు చేసిన పంట వివరాలు, నీటి పారుదల సౌకర్యానికి సంబంధించిన పత్రం, సర్వీసుకు ప్రభుత్వం మీటరు ఏర్పాటు చేయవచ్చని తెలుపుతూ అనుమతి పత్రాలు అందజేయాలి. నిబంధనలు సరళతరం చేసి సర్వీసులు త్వరితగతిన అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అదనపు వసూల్లు జరుగుతోంది ఇలా...

రైతులు మీసేవ ద్వారా దరఖాస్తులు చేస్తే త్వరగా మోటర్లు మంజూరు కావడం లేదని విద్యుతశాఖ ఉద్యోగులే మీ సేవా కేంద్రాల వద్ద రైతుల పేరుతో దరఖాస్తులు చేస్తున్నారు. మీసేవలో 5హెచ్‌పి మోటార్లకు, 10హెచ్‌పి మోటార్లకు మండల స్థాయిలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సీనియారిటీ ప్రకారం పనులు నిర్వహించాల్సి ఉంటుంది. కాని ఎక్కువ డబ్బులు ఇచ్చిన రైతులు, మీసేవలో విద్యుత ఉద్యోగులు ద్వారా దరఖాస్తు చేసిన వ్యవసాయ మోటార్లు ఏర్పాటు పనులు ముందుగా చేస్తున్నారు. పనులైన తర్వాత అదనంగా రూ.25వేల నుంచి రూ.30వేల వరకు రైతుల నుంచి వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మలను కూడా రైతులతోనే చేయిస్తున్నారు. విద్యుత స్తంభాల తరలింపు భారంసైతం రైతులపైకి నెట్టేస్తున్నారు. దీంతో ముడుపులు చెల్లించుకోలేని కనెక్షన్ల కోసం దిగాలుగా ఎదురు చూస్తున్నారు.

గ్రామ సభల వివరాలు అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జూలై ఒకటి నుంచి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో గ్రామ, వార్డు సభల షెడ్యూల్, వేదిక, ఇతర వివరాలను ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు లాగిన్‌ద్వారా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ మేరకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. జిల్లా పరిధిలోని 512 గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష సర్వే జరుగుతుందన్నారు. ఈ సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసి, ఎప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం టోకెన్లు జారీ చేయాలన్నారు. సర్వీస్ రిక్వెస్ట్ అప్‌డేట్ చేయాలన్నారు. ఒకటిన జరిగే గ్రామ వార్డు సచివాలయాల వివరాలు ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు నిర్ధారించామన్నారు. అందుకు అనుగుణంగా వ్యక్తిగత లాగిన్‌లో వాటి వివరాలు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. 139 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో 1,78,225 గృహాలను సందర్శించాల్సి ఉందన్నారు. ఇప్పుఇ వరకూ 1,06,815 గృహాలను సందర్శించారన్నారు. ఇప్పటి వరకు 75,113 టోకెన్లు జారీ చేసి 57,507 సేవా అభ్యర్థనలు రూపొందించామన్నారు. అర్హులు పథకాలు అందించే విధంగా సంబంధిత వివరాలు లబ్ధిదారుల నుంచి తీసుకుని వాలంటీర్ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. జెసి ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ సర్వేలో క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయి టెక్నికల్ అసిస్టెంట్‌ను సంప్రదించాలన్నారు. అందుకు అనుగుణంగా టోకెన్ ఇవ్వలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లా డివిజన్, మండల, సచివాలయం, డివిజన్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

23 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కొవ్వూరు హైవే జంక్షన్ సమీపంలో లారీలో అక్రమంగా తరలిస్తున్న 23.70 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌ఛార్జి ఎస్‌పి కె.కుమార్ ఈ వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఒక లారీలో 474 ప్లాస్టిక్ బస్తాల్లో 23.70 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గుర్తించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలోని కుసుమంచిలి నుంచి రాజమహేంద్రవరానికి వీటిని తరలిస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం గంగవోలు గ్రామానికి చెందిన లారీ యజమాని, డ్రైవర్ బత్తిన కొండలరావును అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ బియ్యం తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన షేక్ మీరావలీ తరలిస్తున్నాడన్నారు. కొవ్వూరుకు చెందిన ఇద్దరు విలేకర్ల సహకారంతో ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. బియ్యం విలువ రూ.17లక్షల వరకూ ఉంటుందన్నారు. విలేకరికి చెందిన ఒక స్కూటీని సీజ్ చేశామన్నారు. బియ్యం యజమాని, లారీ యజమానులు,

సీజ్ చేసిన బియ్యం లారీతో అధికారులు

విలేకర్లపై క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు చేశామన్నారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు సత్యకిషోర్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కొవ్వూరు సిఎస్‌డిటి బాపిరాజు, కానిస్టేబుల్స్ వీరబాబు, కిషోర్, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

1న సూరారెడ్డి నర్సింగ్ హోమ్‌లో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలోని పందలపాక గ్రామంలో సూరారెడ్డి నర్సింగ్ హోమ్ అండ్ ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా జూలై 1న ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో మహిళలకు సంబంధించి వచ్చే ప్రసూతి, గర్భకోశ వ్యాధులకు సంబంధించిన సమస్యలు, సంతాన సమస్యలు, జనరల్ సమస్యలకు సంబంధించి వైద్యులు ఎం.లీలాసెరీన్, (సీనియర్ కన్సల్టెంట్), విశాఖకు చెందిన డాక్టర్ పి.కీర్తి కాకినాడలో డాక్టర్ ఓబుల్‌రెడ్డి హార్ట్ కేర్ అండ మల్టీస్పెషల్టీ సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం.భార్గవి వైద్యసేవలు అందిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ చేస్తారన్నారు. ఆరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం ఉంటుందన్నారు. ఏవైనా అనారోగ్య సమస్యలను గుర్తిస్తే, అవి ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తే ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు.

ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్న ముస్లిములు

త్యాగాలకు ప్రతీక బక్రీద్

ప్రజాశక్తి-కడియం, తాళ్లపూడి

కడియం మసీదులో గురువారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. నమాజ్ నిర్వహించిన గురువు సయ్యద్ జుబేర్ 150 మంది ముస్లిం సోదరులతో ప్రార్ధన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అన్నారు. ప్రతి మనిషి జీవితంలో త్యాగం ఒక భాగంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు షేక్ సలీమ్, బాషా, అబ్దుల్లా, రహీమ్, గౌస్, మీరా వలీ తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడిలో బక్రీద్‌ను ఘనంగా నిర్వహించారు. త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని అబూ బకార్ మసీద్ కమిటీ అధ్యక్షులు సర్దార్ అన్నారు. బక్రీద్ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

ఇళ్ల స్థలాల పేరుతో మభ్యపెడుతున్నారు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఇళ్ల స్థలాల పేరుతో ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెడుతుందని టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకొచ్చిన మూడేళ్ల క్రితం స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇదేవిధంగా భూ సేకరణ, పట్టాల పంపిణీ హడావుడి చేశారన్నారు. స్థానిక సంస్థలోల అత్యధిక స్థానాలు గెలుచుకునేందుకు. బాట వేసుకున్నారన్నారు. అనంతరం ఆ మాటను మరిచారన్నారు. నాలుగేళ్లుగా ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురం ఉంటున్నా పట్టించుకనే వారే కరువయ్యారన్నారు. వాలంటీరల ద్వారా ఈ సమాచారం తెలినా ముఖ్యమంత్రికి పేదలు ఇళ్ల కోసం పడుతున్న ఇబ్బందులు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. సాధారణ ఎన్నికలు రానున్న తరుణంలో మళ్లీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల విషయాలను తెరపైకి తెస్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకుల కుతంత్రాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపికే పట్టం కట్టనున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు యుద్ధనపూడి బ్రహ్మ రాజు, యలమాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి జమ్ముల వీరవెంకటసతీష్ ఉన్నారు.

వెంకన్నను దర్శించుకున్న చందన నాగేశ్వర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

తొలి ఏకాదశి సందర్భంగా ధవళేశ్వరం గ్రామంలో వెంకటేశ్వరస్వామిని వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆయన వెంట హితకారిణీ ట్రస్ట్ డైరెక్టర్ సరితా రాణి, నాయకులు సాధనాల శివ, తలారి ప్రసాద్, పి.భాను, పరేష్, పట్టపగలు వెంకటలక్ష్మి, కళ్యాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కృష్ణునిపాలెం గ్రామాభివృద్ధికి అవరోధాలు కల్పించడం సరికాదని సర్పంచ్ రౌతు సత్యవతి, వైసిపి సీనియర్ నాయకులు రౌతు జోగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాన్ని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముసురిమిల్లి కాలువ వంతెనను రూ.40 లక్షలతో ప్రారంభించారన్నారు. తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంజీవయ్య నగర్‌లో రెండు సత్య సాయి వాటర్ ట్యాంకులను రూ.7 లక్షతో నిర్మించారన్నారు. అలాగే కృష్ణుని పాలెంలో రూ.4 లక్షలతో వాటర్ ట్యాంకును నిర్మించామన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో సుమారు 1,067 నిర్వాసిత కుటుంబాలు ఉంటున్నాయన్నారు. అక్కడ తాగునీటి ఇబ్బందులను ఎంఎల్ఎ చంటిబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన చొరవతో రూ.8లక్షలతో 30 వేల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ నిర్మించామన్నారు. కొత్తూరులో ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు రూ.20లక్షలతో రోడ్డు, చిన్నూరులో రూ.14 లక్షలతో హెల్త్ సబ్‌సెంటర భవనం ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌బికె, రహదారుల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. అయితే ఈ పనులకు పంచాయతీలో ఆమోదం చేయాల్సి ఉండగా, టిడిపికి చెందిన వార్డు సభ్యులు ఆమోదం తెలపకుండా అడ్డుకుంటున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సంబంధిత పనులకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఇఒపిఆర్‌డిని నియమించి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రత్యేక అధికారిగా వచ్చిన తర్వాత పనులకు మోక్షం కలిగిందన్నారు. ఇప్పటికైనా గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అంబటి ప్రసన్న, ఇజ్జిన కిరణ్ కుమార్, తుర్రం సత్యవతి పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జోగేశ్వరరావు

జగనన్న సురక్షలో పాల్గొన్న ఎంఎల్ఎ వెంకట్రావు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రజాశక్తి - గోపాలపురం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని, అందులో భాగంగానే జగనన్న సురక్ష పేరుతో ప్రభుత్వ కార్యక్రమం చేపట్టిందని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. గురువారం మండలంలోని గుడ్డిగూడెంలో సర్పంచ్ మడిచర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకొని జగనన్న సురక్షపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. వివిధ శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజా అవసరాలను సేకరించి వాటిని పరిష్కరించాలన్నారు. జూలై 1 నుంచి ఏర్పాటు చేయనున్న జగనన్న సురక్ష క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి కె.లలిత, వి.శ్రీరామ్మూర్తి, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు ఎండపల్లి కవిత, సగ్గొండ సర్పంచ్ ఎండపల్లి శేఖర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వయం శక్తి సంఘాలు అభివృద్ధి కావాలి

ప్రజాశక్తి -గోకవరం

స్త్రీ స్వయం శక్తి సంఘాలు మరింత అభివృద్ధి చెందాలని రాజమహేంద్రవరం ఇండియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ పిఎస్ఎస్.సుధాకర్ అన్నారు. గోకవరంలో ఉత్తమ స్వయం శక్తి సంఘం అవార్డు ప్రదానోత్సవ నిర్వహించారు. వెలుగు గ్రామ సమైక్య సంఘానికి చెందిన సాయిబాబా గ్రూపు ఉత్తమ మహిళా స్వయం శక్తి సంఘంగా నిలిచింది. ఈ సంఘ సభ్యులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను ఆయన అందించారు. అనంతంర ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం జోనల్ పరిధి ఉభయగోదావరి జిల్లాల్లో 65 బ్రాంచ్‌ల్లో సాయిబాబా గ్రూపు ఉత్తమ సంఘంగా నిలిచిందన్నారు. మిగిలిన సంఘాలు కూడా అభివృద్ధి చెందాలని, ఇలాంటి అవార్డులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆర్.ఆనంద్, జి.చంద్రశేఖర్ యానిమేటర్ కలవల కనకరత్నంకుమారి, ప్రెసిడెంట్ కె.వీరవెంకటఅమరవాణి, సెక్రటరీ కె.పావనలక్ష్మి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞాపికను అందిస్తున్న జోనల్ మేనేజర్ సుధాకర్

సిఎం వ్యాఖ్యలపై సువర్ణరాజు ఆగ్రహం

ప్రజాశక్తి-నల్లజర్ల

అమ్మఒడి సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జనసేన అధినేత పవనకళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సువర్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపల్లిలో ఎస్ఎస్ అపార్ట్‌మెంట్ అవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల మధ్యలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను చూస్తే ఈ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి మెస్సేజ్ ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఒక అవినీతి పరుడు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నా పర్వాలేదు కాని, మూడు పెళ్లిళ్లు చేసుకుంటే వచ్చిన నష్టమేంటి అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చోడ సాని బాపిరాజు, పార్టీ నాయకులు రుద్ర శ్రీను, పిల్లి కాంతారావు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, కవులూరి సత్తిబాబు, వరుణ్ శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఇప్పటిదాకా మనతో ఆడుకుంది... చాల్లేదా..?

ఎకరాకు రూ.10 వేల సాయం చేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

తెలంగాణా తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం అందించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ స్తూపం వద్ద ఎపి రైతు సంఘం జిల్లా విస్తత స్థాయి సమావేశంలో కె.జ్యోతిరాజు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడారు. సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విధానాలతో ప్రతి ఐదు నిమిషాలకు ఒక రైతు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ భీమోలు భూముల పట్టాదారుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. భూస్వాములు కొంతమంది కౌలుదారులను సృష్టించి భూమిని పట్టాదారులు కాకుండా చేయాలని చూస్తే ఊరుకోబోమన్నారు. పోరాటం ఫలితంగా 150 మందికి 360 ఎకరాల భూమిని ప్రభుత్వం పంచిందన్నారు. దాన్ని లాక్కోవాలని చూస్తే సహించేదది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆచంట సత్యనారాయణ, ఎం.పుల్లారావు, కె.వెంకట్రావు, వి.కొవ్వాడయ్య, ఒ.వెంకట్రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- కడియం

వాహనదారులు తప్పని సరిగా రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని టోల్ మేనేజర్ కెవిఎస్ఎన్.రెడ్డి, ప్లాజా మేనేజర్ నెహేమియా అన్నారు. మండలంలోని బుర్రిలంక జాతీయ రహదారి వద్ద ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా వాహనదారులకు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనానికి ప్రమాదాలను నివారించేందుకు వెనక ప్రాంతంలో రేడియం స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సూచికలు అనుసరించి వేగాన్ని నియంత్రించుకుంటూ వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో వాహనాల ప్రయాణాన్ని పూర్తిగా నిషేధించామని అధికారులు తెలిపారు. హైవేకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సోస్‌ను అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సూపర్‌వైజర్ సురేష్, హైవే అధికారి రమేష్, హెచ్‌ఒయు రవి, శ్యామ్, విజయ్, సతీష్, హెచ్‌ఆర్ రమేష్ పాల్గొన్నారు.

మహాలానోబిస్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చూపించి భారతదేశ గణాంక మూల కర్త పితామహుడిగా పేరుగాంచిన ఆచార్య ప్రశాంతచంద్ర మహాలానోబిస్‌కు పలువురు ఘనంగా నివాళులర్పించారు. నోబిస్ జయంతిని గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నోబిస్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల గణాంక అధికారి, జిల్లా ప్రణాళికా శాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ లీలావతి, విఆర్ఎలు సురేష్, శ్రీలక్ష్మి, నాగరాజు, భాగ్యలక్ష్మి, సర్వే సహాయకులు నాగేంద్ర, కానిస్టేబుల్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా సూర్యప్రకాశరావు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు, నేలటూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా కోడి సూర్యప్రకాశరావు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చాగల్లు వృద్ధాశ్రమమంలో గురువారం జరిగింది. లయన్స్ పాస్ట్ గవర్నర్ కొత్తపల్లి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్లబ్ నూతన అధ్యక్షునిగా కోడి సూర్యప్రకాశరావు, కార్యదర్శిగా ఆళ్ల వెంకట సత్యనారాయణ, కోశాధికారిగా పోలిశెట్టి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. పూర్వపు అధ్యక్షులు పిచ్చుకల వివి.సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు, దేవరపల్లి, నిడదవోలు, తాళ్లపూడి లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

కాలువలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

ప్రజాశక్తి -మామిడికుదురు

మొగలికుదురుకు చెందిన బిళ్ల సరస్వతి (82) పంట కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుందని నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా తెలిపారు. ఈ నెల 26న సరస్వతి కనిపించటం లేదంటూ ఆమె మనుమడు ధర్మతేజ ఇచ్చిన ఫిర్యాదుమేరకు అదశ్యం కేసు నమోదు చేశామన్నారు. 28వ తేదీ బుధవారం ఇంటి పక్కనే ఉన్న పంట కాలువలో ఆమె శవమై కనిపించిందన్నారు. తనను వేరే ఇంట్లో ఉంచారన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.

ఉపాధి కూలీకి పాము కాటు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన మండల పరిధిలోని కందికుప్ప గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి గురువారం పాము కాటుకు గురైన సంఘటన చోటు చేసుకుంది. కందికుప్ప గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ జగడం కనకదుర్గ పచ్చగడ్డి తొలగిస్తుండగా పాముకాటు వేసిందని ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్‌సీత తెలిపారు. కూలీలు, స్థానికులు ఆమెను వైద్యం కోసం కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారు, 108 వాహనంలో అమలాపురం ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎపిఒ ఎన్.శ్యామ్ రాజ్ తెలిపారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చాగల్లు

భార్య మందలించిందని పురుగుమందు తాగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన చంద్రవరం గ్రామంలో చోటు చేసుకుంది. కాట్రు వీర్రాజు (45)ను ఇంట్లో ఏ విధమైన సహకారం లేదని భార్య మందలించడంతో బుధవారం పురుగుమందు తాగాడు. నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించగా అక్కడ చికిత్స బుధవారం రాత్రి మృతి చెందాడు. మతుడు సోదరుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు

ప్రమాదానికి గురైన బస్సు

బస్సు, లారీ ఢీకొని ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

ఆర్‌టిసి బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో ఏడుగురికి గాయాలైన సంఘటన గురువారం తెల్లవారుజామున గోపాలపురంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ నాగర్ కర్నూల్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు హైదరాబాదు నుంచి రాజమహేంద్రవరం వస్తుండగా విశాఖపట్నం నుంచి భద్రాచలం వెళుతున్న ఎరువుల లోడ్ లారీ బస్సును ఎదురుగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి గాయాలయ్యాయి. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో, వేరొక వాహనంలో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వీరిని మెరుగైన వైద్యం కొరకు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎస్ఐ రామ కృష్ణ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే రక్షణ చర్యలు చేపట్టారు.

ఆలయం వద్ద బైకు చోరీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట ప్రాచీన శ్రీమాండవ్య నారాయణస్వామి ఆలయం వద్ద గురువారం మోటార్ సైకిల్ చోరీ చేసినట్లు బాధితుడు అనపర్తి గ్రామానికి చెందిన తాడి బసవరెడ్డి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలయానికి స్వామివారి దర్శనం నిమిత్తం వచ్చి తన యాక్టివా మోటార్ సైకిల్ ఆలయం బయట పార్క్ చేసి వెళ్లాడు. దర్శనం చేసుకుని వచ్చేసరికి బైకు కనిపించలేదని బసిరెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. సిఐ కె.దుర్గాప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో రూ.2.30 లక్షల చోరీ

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కృష్ణునిపాలెంలో పోలిశెట్టి శివరామకష్ణ నాయుడు ఇంటిలో రూ.2.30 లక్షలు చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధి ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన శివరామకష్ణ ఇంటి కుటుంబ సభ్యులు ఈ నెల 28న పట్టిసీమ వెళ్లారు. రాత్రి 11:30 గంటలకు ఇంటికి వచ్చారు. ఇంటికి వేసిన తాళాలు బద్దల కొట్టి ఇంట్లో ఉన్న రూ.2.30 లక్షల నగదు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు గుర్తించారు. ఎస్ఐ ఎంవిఆర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

తాళ్లరేవులో సిసి డ్రెయినేజీ నిర్మాణం

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్లరేవు గ్రామపంచాయతీ పరిధిలో గ్రంధి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుంచి పబ్బినీడి విజయ్ ఇంటి వరకు సుమారు 150 మీటర్లతో సిసి డ్రైన్ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె సిసి డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ రూ.5 లక్షల నిధులు కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.అనుపమ, తాళ్లరేవు జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, స్థానిక ఎంపిటిసి నందికోళ్ల శ్రీదేవి, రెడ్డి రెడ్డిబాబు, వార్డు సభ్యులు చిక్కం సత్తిబాబు, దేవస్థాన చైర్మన్ కొల్లు శ్రీనివాసరావు, ఎంపిటిసి రత్న ముత్యాలరావు, భూసారపు పద్మారావు, ఆకుల వెంకన్న, చిట్టూరి చలపతి, కె.మల్లేశ్వరరావు, బొంతు శ్రీనివాస్, రోళ్ల నాని, పి.మణి పాల్గొన్నారు.

రైతులకు ఇకెవైసి పాట్లు

పిఎం కిసాన్ సాయానికి తప్పనిసరి
జిల్లాలో 21 వేల మందికి పూర్తి కాని ప్రక్రియ
నేటితో పూర్తి కానున్న గడువు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంది. పథకాలు వర్తించాలంటే సవాలక్ష నిబంధనలు విధిస్తుంది. దానిలో భాగంగానే పిఎం కిసాన్ పథకం డబ్బులు రావాలంటే ఇకెవైసి తప్పనిసరిగా అని ప్రభుత్వం చెబుతోంది. దీంతో ఇకెవైసి చేయించుకొనేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కాగా ఈనెల 30 శుక్రవారంతో గడువు ముగుస్తుంది.

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా సంవత్సరానికి మూడు విడతల్లో రూ.6 వేలు ఇస్తోంది. ఆ సొమ్ము అందాలంటే తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలి. వచ్చే నెల జులైలో 14వ విడతలో పిఎం కిసాన్ పథకం డబ్బులు పడాలంటే తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాల్సిందేనని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అర్హులైన లబ్ధిదారులు సమీపంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాలు మీసేవ కేంద్రాలు వివరాలు నమోదు చేసుకోవాలి. బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింక్ ఉంటేనే మొబైల్‌కు ఒటిపి వస్తుంది. దీని ద్వారా ఇకెవైసి పూర్తవుతుంది. పిఎం కిసాన్ వెబ్ సైట్ లోనూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు.

21 వేల మంది దూరం

జిల్లాలో 1,42,571 మంది పిఎం కిసాన్ పథకానికి అర్హులుగా ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 1,20,622 మందికి ఇకెవైసి పూర్తి అయ్యింది. ఇంకా 21,909 మందికి చేయాల్సి ఉన్నా వివిధ కారణాలతో నిలిచిపోయింది. జిల్లా సరాసరి మొత్తంగా 85 శాతం పూర్తి చేసారు. తాళ్లరేవు మండలంలో 75 శాతం, సామర్లకోట 77, రౌతులపూడిలో 78, సంఖవరం, కరపలో 79 శాతం, తుని 81, గండేపల్లి 82, ఏలేశ్వరం 83 శాతం మాత్రమే పూర్తయ్యింది. నేటితో గడువు ముగుస్తున్నందున పలువురు రైతులకు పథకం సొమ్ములు నిలిచిపోనున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు ఆర్‌బికెలు, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. లబ్ధిదారులుగా వున్నప్పటికీ కొందరి రికార్డుల్లో తప్పులు ఉన్నాయని, మరికొందరు మరణించారని, ఆధార్ తో లింక్ కాలేదని, మొబైల్ నెంబరు బ్యాంకు ఖాతాకు అనుసంధానం కాలేని వారికి ఇకెవైసి పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు.

నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బసవేశ్వర స్వామి గుడి వద్ద ఒరిగిన విద్యుత్ స్తంభం స్థానంలో గురువారం నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. ఈ నెల 26న ప్రజాశక్తిలో ప్రచురితమైన 'ఒరిగిన విద్యుత్ స్తంభం - జనం భయాందోళనలు' శీర్షికతో ప్రచురితమైన వార్తకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. వెంటనే ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారపుపేటకు చెందిన కర్రా భద్రరావు మాట్లాడుతూ వెంటనే స్పందించి నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం

వైసిపి క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షునిగా ఎండ్లూరి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వైసిపి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ ఉపాధ్యక్షులుగా సామర్లకోటకు చెందిన లెక్చరర్ ఎండ్లూరి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు దడాల జాషువా గిరి జిల్లా ఉపాధ్యక్ష పదవిని తనకు ప్రకటించినట్టు ఎండ్లూరి విలేకరులకు తెలిపారు. తెలుగు లెక్చరర్‌గా, తెలుగు కవిగా రాణిస్తున్న ఎండ్లూరికి జిల్లా ఉపాధ్యక్ష పదవిని అందించడం పట్ల సామర్లకోట పట్టణానికి చెందిన క్రైస్తవ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. తమ నియామక ఉత్తర్వులు మరో రెండు రోజుల్లో జిల్లా అధ్యక్షుడు జాషువా గిరి ద్వారా అందుకోనున్నట్టు ఉపాధ్యక్షులు ఎండ్లూరి తెలిపారు. ఈ సందర్భంగా ఎండ్లూరి ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెష్, మున్సిపల్ క్రిస్టియన్ మైనారిటీ కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, సామర్లకోట మండల పాస్టర్ అసోసియేషన్ నాయకులు, కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, మద్రి శేషారావు తదితరులు ఉన్నారు.

3, 4, 5 తరగతులను కొనసాగించాలి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

పాఠశాలల తరగతుల విలీనంతో శివారు గ్రామాల విద్యార్థులకు ఇబ్బందులు తగ్గించడానికి 3, 4, 5 తరగతి గదులు యథావిధిగా కొనసాగించాలని, రవాణా సౌకర్యం కల్పించాలని వైసిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ డిఇఒ అన్నపూర్ణకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. మండల పరిషత్ పాఠశాలలో నుంచి 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో పాఠశాలలో చదివే విద్యార్థులకు కాస్త ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పాఠశాలకు రావడానికి రవాణాపరంగా, ట్రాఫిక్ పరంగా చాలా ఇబ్బందులు పడవలసి వస్తోందన్నారు. ఈ గ్రామాలలోని విద్యార్థుల చదువులకు ఇబ్బందులు లేకుండా తరగతులు యథావిధిగా కొనసాగించడానికి పునరాలోచించవలసిందిగా, రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

బక్రీద్ ప్రార్థనలు సామర్లకోట మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ప్రవక్త త్యాగ నిరతికి ప్రతీకగా పిలువబడే బక్రీద్ ప్రార్థనలు అన్ని మసీదుల్లో ఉదయం 6 గంటల నుంచి నిర్వహించారు. ముస్లిం సోదరులు అందరికీ ఒకే విధమైన ప్రేమను పంచుతారని, త్యాగాలకు వెనకాడరని ఇమామ్ ఇలియాస్ బోధించారు. ముస్లిములకు హౌసింగ్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి (బాబు) శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సంఘాల నాయకులు ఎండీ తాహిర్, హబీబుల్లా, షఫీయుల్లా, ఎండి సైపుల్లా, మామా పాచి, ఎస్.రెహ్మాన్, పునప్ బాషా, షరీఫ్, యాసిన్, ఇమామ్‌లు పీరు దాలమ్, మస్కిన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ ఆలయంలో రద్దీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తొలి ఏకాదశి సందర్భంగా పురాతన దేవాలయమైన పాండురంగ ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. ఆలయ నిర్వాహకులు అయోధ్యుల పద్మ రాజేంద్ర కుమార్, అయోధ్యుల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పూజలు చేశారు. పంచారామ క్షేత్రమైన కుమార రామ భీమేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కార్య నిర్వహణాధికారి డి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సాయిచంద్ మరణం తీరని లోటు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంబేద్కర్ భావజాలాన్ని వాడవాడలా విస్తరింప జేసిన ప్రముఖ చైతన్య గాయకుడు సాయిచంద్ ఆకస్మిక మతి తీరని లోటని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ యడ్ల కుటుంబరావు పేర్కొన్నారు. తాళ్లరేవులో సాయి చంద్‌ఏను స్మరించుకుంటూ ఆయన పాటలను పాడి నివాళులు అర్పించారు. మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెయ్యల రమేష్, కో ఆర్డినేటర్ రెడ్డి గిరిబాబు, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు, దడాల రామకృష్ణ, వినకోటి గోపి, షణ్ముఖరావు, కాశి రవికుమార్, విప్పర్తి శ్రీనివాస్, కోరుకొండ చంటి పాల్గొన్నారు.

యానాం వార్తలు

సాయం అందిస్తున్న ఎంఎల్ఎ అశోక్, రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - యానాం

తాళ్ళరేవు బైపాస్ సుబ్బారాయుడు దిమ్మ వద్ద మే 14న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.30 వేల చొప్పున సాయం అందజేశారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి ద్వారా గురువారం ఆర్థిక సహాయాన్ని వరి ఇళ్లకు వెళ్లి అందజేశారు. త్వరలో ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చేస్తానని మృతుల కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ అశోక్ హామీ ఇచ్చారు.

యానాంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మసీద్-ఎ-కాబా, జామియా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్, రాజ్యసభ సభ్యుడు సెల్వ గణపతి

నెహ్రూ యువ కేంద్రం కార్యక్రమాలకు ప్రశంస

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో యువ ఉత్సవం 2023 కార్యక్రమాన్ని జిల్లా యువజన అధికారి తిర్రి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కె ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వరుగు భాస్కర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, లంక వినయ్, మన్నే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'మానవతా' సేవలను విస్తృతం చేయాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

అనేక రూపాల్లో ప్రజల అవసరాలు తీర్చుతూ అన్ని సమయాల్లోనూ అందరికీ అందుబాటులో ఉంటున్న మానవతా సంస్థ సేవలను మరింత విస్తతం చేయాలని, సభ్యత్వాలను మరింతగా పెంచడానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. తాళ్లపూడి మండల మానవతా శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. తాళ్లపూడి లోని సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరిగింది. మండల గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధన్‌రావు జ్యోతిప్రజలతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గంగాధర్ హాజరై మాట్లాడారు. మానవతా సంస్థ సేవలను వివరించారు. మండల శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా సాయన సుబ్బారావు, ఉపాధ్యక్షునిగా అంకెం సురేష్, కార్యదర్శిగా తిగిరిపల్లి చినదోసయ్య, సహాయ కార్యదర్శిగా పెమ్మాడి దుర్గాప్రసాద్, కోశాధికారిగా అప్పన హనుమంతరావు, మరో ఐదుగురు ఈసీ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.

మానవత నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

ఆర్ట్స్ ఉపాధ్యాయుడు రాజకుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడలో నిర్వహించిన చిత్రకళా పోటీల్లో విద్యార్థుల పతకాలు సాధించడానికి కృషి చేసిన ఆర్ట్స్ ఉపాధ్యాయుడు రాజమకుమార్‌ను పలువురు గురువారం సత్కరించారు. వివరాలు ఇవి..

ఇటీవల డ్రీమ్స్ యంగ్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమీ ఫైన్‌ఆర్ట్స్ ఫౌండేషన్ విజయవాడలో నిర్వహించిన చిత్రకళ పోటీల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గురుకుల విద్యార్థులు నాలుగు స్వర్ణ పథకాలు, మూడు వెండి పతాకాలు సాధించారు. విద్యార్థులను ఉత్తమ చిత్రకారులుగా తీర్చిదిద్దిన ఆర్ట్స్ టీచర్ ఊర్రం రాజకుమార్‌ని' ఉత్తమ చిత్రాకళ ఉపాధ్యాయుడు" అవార్డుతో డ్రీమ్స్ సంస్థ వారు సత్కరించారు. ఈ సందర్భంగా గురువారం అమలాపురానికి చెందిన వైసిపి నాయకులు వంటెద్దు వెంకన్న నాయుడు, జనుపల్లికి చెందిన సమాజ సేవకురాలు, అమలాపురానికి చెందిన సాయి సంజీవిని వాకర్స్ యోగ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జల్లి సుజాత, ఆర్ట్స్ టీచర్ ఊరం రాజ కుమార్‌ని సన్మానించారు. ఈసందర్భంగా వెంకన్ననాయుడు ఉపాధ్యాయుడు రాజ కుమార్‌కు అభినందనలు తెలిపారు. సుజాత మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీయడానికి ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నేతల శ్యాం ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎండి. ఇబ్రహీం జానీ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని ఆర్ట్ టీచర్ రాజ్ కుమార్ ని విద్యార్థులను అభినందించారు.


రాజ్ కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నిరుపయోగంగా సంపదతయారీ కేంద్రాలు

సేకరించిన చెత్తను
తగలబెడుతున్న వైనం

ప్రజాశక్తి-మండపేట

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి. ఎంతో ఆర్భాటంగా, మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసింది. కానీ ఆచరణలో మాత్రం లక్ష్యం నెరవేరడం లేదు. రూ.లకల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ కేంద్రాలు నేడు అధ్వానంగా తయారయ్యాయి. రోజువారి సేకరించిన చెత్తకు నిప్పు పెడుతుండటంతో వాయు కాలుష్యానికి కారణమవుతున్నారు. మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారుతున్నాయి. గ్రామాలలో సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి తరలించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో రహదారులు, కాలువల చెంతన ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పెరిగిపోతున్నాయి. చెత్తను తరలించేందుకు కార్మికులు, వాహనం కూడా అందుబాటులో ఉన్నప్పటికీ చెత్తను సంపద కేంద్రానికి తరలించకుండా రోడ్లపైనే వేసి తగులబెట్టేస్తున్నారు. పొగ కారణంగా వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. రోడ్లు, కాల్వల వెంబడి చెత్తాచెదారాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలగతోడులో కాలువ చెంతనే తగలడిపోతున్న చెత్త

ఘనంగా పాపారాయుడు పుట్టినరోజు

ఆస్పత్రిలో వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మండపేట

వైసిపి రంపచోడవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు పుట్టినరోజు వేడుకను గురువారం ఘనంగా నిర్వహిం చారు. స్థానిక ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్, మయూరి వృద్ధాశ్రమం, అంధుల పాఠశాలల్లో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కామత్ ఆర్కేడ్ లో పాపారాయుడు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి భవాని, ఎంపిపి ఉండమట్ల వాసు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరావు, ఏపిసి డైరెక్టర్ పలివెల సుధాకర్, అడబాల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న సత్యవతి

ప్రెస్ క్లబ్ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం ప్రెస్ క్లబ్ అభివద్ధికి కృష్ణునిపాలెం ఎంపిటిసి సభ్యులు తుర్రం సత్యవతి రూ.5వేల విరాళం అందించారు. గురువారం గోకవరం ప్రెస్ క్లబ్‌లో కృష్ణునిపాలెం సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి సత్యవతి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో మెంబర్‌గా నియమితులైన సందర్భంగా గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి రూ.5వేల సాయం ప్రకటించారు. ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా నియమించిన ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు, సహకరించిన సర్పంచ్ ఆదిలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబటి ప్రసన్న, ఐ.కిరణ్‌కుమార్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు పడాల వీరభద్రరావు, పెనుగొండ సత్యానందం, సహాయ కార్యదర్శులు అల్లాడి సింహాచలం, గంధం బాబూరావు, ఎం.జయరాజ్, బి.ఆనంద్, బత్తిన రామకృష్ణ, వైవి.సత్యనారాయణ, వి.గుబ్బరాజు శ్యామ్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పప్పు, బెల్లం అందజేత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం బండారులంక పంచాయితీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు తొలి ఏకాదశి సందర్భంగా గురువారం శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి పప్పు, బెల్లం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిచ్చిక శ్యామ్, మాడా మాధవి, బల్ల చక్రవర్తి, కాశీన బాబీ, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

అందజేస్తున్న శంకరమూర్తి

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. No. 63/2015
Between:
గొడవర్తి పద్మావతి ...వాది
మరియు
ఈదల లక్ష్మీకాంతం వగైరా...ప్రతివాదులు
To,
D_8 : కొరిపల్లి ఆదిసూర్య కుమారి, W/o. వెంకట్రావు
D_9 : కందుల శ్రీరామ సత్యాదేవి, D/o. వెంకట్రావు, కుందూరు, కె. గంగవరం మండలం.
...8, 9 ప్రతివాదులు
పై నెంబరు దావాలో 8, 9 ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 06-07-2023.** కాబట్టి మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా తేదీ **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి తెలుపుకోవలెను.
వాయిదా తేది : 06-07-2023
T.P.R. చంద్రశేఖర్, అడ్వకేట్
డో.నెం. 33-8-15, రాజాజీ వీధి, కాకినాడ
కాకినాడ ది.22-06-2023 సెల్: 9440337629

దస్తావేజు పడిపోయినది
నా క్లయింట్, హైదరాబాద్, కింగ్ కోటి సిటీలో, దేవేందర్ గ్రీన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ గారు అయిన హైదరాబాద్, రోడ్ నెంబర్: 12, బంజారా హిల్స్ నివాసి అయిన **కుల్‌దీప్ సింగ్ బగ్గా గారి కుమార్డు రణ్‌బీర్ సింగ్ బగ్గా గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.
నా క్లయింట్‌కు, కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం మరియు గ్రామపంచాయితీకి చెందిన రి.స. నెంబర్: 111/2 రు, పూరా: య. 19-95 సెంట్లులో, య. 12-00 సెంట్లు భూమిలో తూర్పు వైపు య. 4-60 సెంట్లు లేక హెక్టా 1-850 ర్లు భూమికి సంబంధించిన దస్తావేజు నెంబర్: 390/2015, ఎస్.ఆర్.ఒ. జగ్గంపేటలో ది.వి. 04-02-2015 సం॥ము తేదీతో రిజిష్టర్ అయిన దస్తావేజును తీసుకుని, ది.వి. 23-06-2023 సం॥ము తేదీన జగ్గంపేటలో కలర్ జిరాక్స్ నిమిత్తం ఉదయం సుమారు గం॥ 10-00 ని॥లకు వెళ్ళుచుండగా, మార్గ మధ్యములో సదరు దస్తావేజు పడిపోయినది.
సదరు దస్తావేజును రెవెన్యూ రికార్డ్‌లో ఈ-పాస్ బుక్ గురించి మార్పించుకొనుటకు, మండల రెవెన్యూ అధికారి, జగ్గంపేట మండల ఆఫీస్‌కు నా క్లయింట్ వెళ్ళవలసి యున్నది. సదరు దస్తావేజు పోయినందున నా క్లయింట్ ఈ-పాస్ బుక్ తీసుకుని యుండలేదు. సదరు దస్తావేజు దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింట్‌కు గానీ ఈ ప్రకటన వెలువడిన రెండు రోజులలోగా తెలియజేయండి. సదరు ఆస్తిని నా క్లయింట్ ఇతరులకు అమ్ముటకు నిర్ణయించుకున్నారు. అందుపై ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన రెండు రోజులలోగా తెలియజేయండి. లేని యెడల సదరు ఆస్తిపై ఎటువంటి క్లయిములు లేవు అనీ, అభ్యంతరములు లేవు అనీ నా క్లయింట్ సదరు ఆస్తిని ఇతరులకు అమ్మివేయవచ్చును.
నా క్లయింట్ సెల్: 9848033733
అల్లంకి రఘురామ్
అడ్వకేట్ & నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమండ్రి
సెల్: 9247465589